





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం

11 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1% డిఏ పెంపు

ఇంతకు ముందు 50.7% డిఎ ఉండగా, ఇపుడు దాన్ని 52.8% కి పెంపు

పెరిగిన డిఎ జనవరి 1, 2026 నుండి అమలు



## జీహెచ్ఎంసి అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యుడు

::: కల్వకుంట్ల కవిత




## మహిళా భద్రత కోసం 'షీ నేత్ర టీమ్స్'!

జోన్‌కో బృందం చొప్పున 7 ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

అత్యాధునిక కెమెరా డిటెక్టర్లను అందజేసిన సీపీ సజ్జనర్

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

పునర్విభజనతో ప్రజా ఉద్యమం!.. రాష్ట్రాల మధ్య అంతరాలు పెరుగుతాయి: సీఎం రేవంత్..

డీలిమిటేషన్ బిల్లును వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్.. అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారన్న హెచ్చరిక

సీడబ్ల్యూసీ సమావేశం అనంతరం ఢిల్లీలో చిట్‌చాట్.. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం

న్యూఢిల్లీ: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ దేశంలో ప్రాంతీయ సమతౌల్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సీట్ల పెంపు పేరుతో రాష్ట్రాల మధ్య వివక్ష పెరిగి, దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం పార్టీల మధ్య పోటీ కాదని, దేశ సమగ్రతకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు.సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరైన అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం, డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించారు. ఎలాంటి విస్తృత చర్చ లేకుండా నియోజకవర్గాల పెంపును అత్యవసరంగా తీసుకురావడం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలున్నాయని ఆరోపించారు. దేశంలో సీట్ల సంఖ్యను భారీగా పెంచితే ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడి, చిన్న రాష్ట్రాలు ప్రాధాన్యం కోల్పోతాయని చెప్పారు. ప్రస్తుతం చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాల మధ్య ఉన్న సీట్ల తేడా మరింత విస్తరించే అవకాశం ఉందని

(మిగతా 2వ పేజీలో)



# అన్నా! దేవుడే నీ దగ్గరకు పంపిండు!

కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి భేటీ

ఎర్రవల్లిలో ఆత్మీయ స్వాగతం.. ఆలింగనం చేసిన బీఆర్ఎస్ అధినేత

ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషమన్న మాజీ మంత్రి

రాజకీయ పరిస్థితులపై చర్చ.. జగిత్యాలలో సభ వేదికగా 20న పార్టీలో చేరిక

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిక దిశగా కీలక ముందడుగు వేశారు. శుక్రవారం ఎర్రవల్లిలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ఆత్మీయత వెల్లివిరిసింది. భేటీకి ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా ఆయనకు ఆత్మీయంగా స్వాగతం చెప్పారు. అనంతరం కేసీఆర్ జీవన్‌రెడ్డిని ఆలింగనం చేసుకుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొంతసేపు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ

(మిగతా 2వ పేజీలో)





## మహిళా బిల్లును ఏకగ్రీవం చేద్దాం రండి

::: అన్ని పార్టీలకు ప్రధాని నరేంద్రమోడి పిలుపు



## కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట

## 'తాటాకు చప్పుళ్లతో భయపడేది కాదు ప్రభుత్వం'

బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు.. వెనక్కి తగ్గేది లేదు: పొంగులేటి

ఆరోపణలకు కౌంటర్‌గా మండిపడ్డ మంత్రి

పేదల పక్షాన నిలిచే పాలన కొనసాగుతుందన్న స్పష్టం

రైతుల కోసం కొనుగోలు, నగదు చెల్లింపుల్లో వేగం

ధరణి స్థానంలో 'భూ భారతి'తో పారదర్శకత

సన్న వడ్లకు బోనస్.. సంక్షేమానికి ప్రాధాన్యం

ఖమ్మం : ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని పేర్కొంటూ, అవి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే అలాంటి విమర్శలకు ప్రభుత్వం ఏమాత్రం వెనక్కి తగ్గబోదని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల పేరుతో అసత్యాలను ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలపై మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎంతగా విమర్శించినా, ఎంతటి ఆరోపణలు చేసినా ప్రజల కోసం పనిచేసే



(మిగతా 2వ పేజీలో)

## 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా జనజీవనంలోకి: డీజీపీ

రాష్ట్ర కమిటీ స్థాయి నేతలూ సర్దుబాటు మార్గం

మావోయిస్టు ప్రభావం పూర్తిగా తగ్గిందన్న పోలీసు అంచనా

గణపతి సహా కొందరు అగ్రనేతలు ఇంకా అజ్ఞాతంలోనే

పునరావాస పథకాలతో ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్: రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం గణనీయంగా తగ్గి, జనజీవన స్రవంతిలోకి తిరిగి చేరే ప్రక్రియ వేగవంతమవుతోందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీకి చెందిన కీలక నేతలు సహా పలువురు మావోయిస్టులు లొంగుబాటు చేయడంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన లొంగుబాట్లతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు దాదాపు ముగిసినట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ, మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయినట్టు వెల్లడించారు. వీరిలో రాష్ట్ర కమిటీకి చెందిన

(మిగతా 2వ పేజీలో)



# అణగారిన వర్గాల సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే

**- మహిళల, దళితుల విద్య హక్కుల కోసం పోరాడిన యోధుడు**

**- సమాజంలో ఉన్న అంటరానితనం కుల అసమానతలను చూసి (సత్యశోధక సమాజం) స్థాపన**

**- భారతదేశ బాలికల కోసం పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి విద్యావేత్త**

**- విద్య యొక్క స్వకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

మహాత్మ జ్యోతిబా పూలే (ఏప్రిల్ 11, 18 27- నవంబర్ 28, 1890) భారతదేశపు అగ్రగామి సామాజిక సంస్కర్త, విద్యావేత్త, మహిళల, దళితుల విద్య హక్కుల కోసం పోరాడిన యోధుడు మహిళా విద్య, కుల నిర్మూలన, అనగారిన వర్గాల సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన సేవలను స్మరిస్తూ వారి జయంతి సందర్భంగా వ్యాసం

**సామాజిక ఉద్యమం:**



సమాజంలో ఉన్న అంటరానితనం, కుల అసమానత లను చూసి చలించిపోయి 1873 లో "సత్య శోధక్ సమాజ్" ( సత్య శోధక సమాజం) స్థాపించి అణగారిన వర్గాల హక్కు ల కోసం పోరాడారు

**మహిళల విద్యకు కృషి:**

18 48 లో పూణేలో తన భార్య సావిత్రి బాయి పూలే తో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు మహిళలు, దళితులు విద్యను అభ్యసించాలని బలంగా వాదించారు, "గులాంగిరి" (బానిసత్వం) అనే పుస్తకాన్ని రాసి కుల వ్యవస్థలోని అన్యాయాలను ఎండగట్టారు

**మహాత్మాగా బిరుదు:**

సామాజిక సేవకు గుర్తింపుగా 1888లో మహారాష్ట్రకు చెందిన విఠల్రావు కృష్ణాజి వందేకర్ ఆయనకు మహాత్మా బిరుదును ప్రధానం చేశారు పూలే ఆశయాలు కుల రహిత సమాజం మహిళ సాధికారతపై ఆయన నమ్మకం నేటికీ మనకు స్ఫూర్తిదాయకం వారి జయంతిని జరుపుకోవడం అంటే ఆయన చూపి వెలుగు బాటలో నడవడానికి ప్రతిజ్ఞ చేయడమే అని అన్నారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల కమిటీ చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్

# తాజ్ పూర్ స్మశాన వాటిక వద్ద ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసిన - సర్పంచ్ ర్యాకాల సంతోష- శ్రీనివాస్

**- ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా, ర్యాకల శ్రీనివాస్ సొంత నిధుల ఏర్పాటు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో స్మశాన వాటికలో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించి అంతక్రియలు జరుగుతున్నప్పుడు స్మశాన వాటిక వద్ద గ్రామ ప్రజలు బంధువులు త్రాగునీరు కోసం ఎంతో ఇబ్బంది పడడం చూసి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**మంత్రి వర్గంలో లంబాడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి**

**గిరిజన ముద్దుబిడ్డగా బాలు నాయక్ పేదల ఆశాజ్యోతి**

**మంత్రి పదవి కట్టబెడితే, ప్రత్యేక నిధులతో నియోజకవర్గం అభివృద్ధి**

**బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచే ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దుబ్బ చరణ్**



దేవరకొండ ఏప్రిల్ 10 వార్త మిర్రర్::

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నాయకుడు, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలనిదేవరకొండ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దుబ్బ చరణ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, సామాజిక న్యాయం పాటించే క్రమంలో బాలు నాయక్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అత్యంత వెనుకబడిన గిరిజన జనాభా అధికంగా కలిగిన మారుమూల దేవరకొండ నియోజకవర్గం నుంచి ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాలు నాయక్, అట్టడుగు స్థాయి నుండి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. తొలుత ఎంపీటీసీగా ప్రస్థానాన్ని ప్రారంభించి, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన బాలు నాయక్‌కు పరిపాలనా పరంగా రాజకీయ పరంగా అపారమైన అనుభవం ఉందని, అది రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.గత పది సంవత్సరాల కాలంలో దేవరకొండ ప్రాంతం ఘోరమైన నిర్లక్ష్యానికి గురైందని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బాలు నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధికి పునాదులు పడ్డాయని ఆ రోజుల్లోనే నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాకు రోడ్డు సౌకర్యం, విద్యుత్ సరఫరా తాగునీరు అందించి గిరిజన ప్రాంతాల రూపురేఖలను బాలు నాయక్ మార్చివేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం పనులను పూర్తి చేయాలన్నా, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత సాగునీటి కష్టాలను తీర్చాలన్నా బాలు నాయక్‌కు మంత్రి పదవి



దక్కడం అనివార్యమని స్పష్టం చేశారు. సింగరాజుపల్లి ఎత్తిపోతల పథకం, నక్కలగండి, గొట్టిముక్కల, పెండ్లి పాకుల, అక్కంపల్లి వంటి కీలకమైన రిజర్వా యర్లను పూర్తి చేసి దేవర కొండను సస్యశ్యామలం చేయాలంటే బాలు నాయక్‌కు అధికారంలో ప్రాధా న్యత ఉండాలని పేర్కొన్నారు.బాలు నాయక్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను పంచుకునే ప్రజా మనిషిగా గుర్తింపు పొందారని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందేలా నిరంతరం ప్రోత్సహిస్తారని తెలిపారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న అభివృద్ధి ప్రదాతగా, గిరిజన ముద్దుబిడ్డగా బాలు నాయక్ పేదల ఆశాజ్యోతిగా నిలిచారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలు నాయక్‌కు మంత్రి పదవి కట్టబెడితే, ప్రత్యేక నిధులతో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, తద్వారా ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటారని దుబ్బ చరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచే బాలు నాయక్ సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బారికేడ్ల తొలగింపు...మున్సిపల్ చైర్‌పర్సన్


**మొగుదాల పావని రమేష్ గౌడ్,**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 10

జాతీయ రహదారి పనుల నేపథ్యంలో తంగడపల్లి రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిపోయాయి. రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్ల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు.?పోలీస్ అధికారులతో చర్చలు ?బారికేడ్ల ఏర్పాటుతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందిస్తూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఉన్నతాధికారులతో చర్చించారు. చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ విజయ మోహన్, సీఐ మన్మథ కుమార్ లతో మాట్లాడి, ప్రజల ఇబ్బందులను వివరించారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే అక్కడి బారికేడ్లను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.?హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు ?చైర్‌పర్సన్ చొరవతో రహదారి క్లియర్ కావడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాక చిరంజీవి, ?డీసీసీ కార్యదర్శులు చింతల సాయిలు, బత్తుల లింగస్వామి గౌడ్,?నాయకులు పల్లె సురేందర్ రెడ్డి, శివారెడ్డి, వెంకటేశం, దయాకర్, శ్రీకాంత్, బాబు, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



# వారం రోజుల్లోనే రైతుల అకౌంట్లోకి డబ్బులు.. ప్రభుత్వం నుంచి బిగ్ అప్డేట్

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇక్కడ ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే డబ్బులు విడదుల చేయనుంది. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి కీలక ప్రకటన చేశారు. వాటి వివరాల్లోకి వెళ్తే..తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారం రోజుల్లోనే ధాన్యం డబ్బులను బ్యాంక్ అకౌంట్లలో జమ చేస్తామని తెలిపింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన జారీ చేశారు. రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, అమ్మిన తర్వాత రైతులకు వారం రోజుల్లో డబ్బులను వారి బ్యాంక్ ఖాతాల్లోకి విడుదల చేస్తామన్నారు. ఇక సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ కూడా త్వరగా రిలీజ్ చేస్తామని, రైతులు వీటి కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 3.80 లక్షల మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు.ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ధరణి పోర్టల్ వల్ల ఎంతోమంది రైతులు తమ భూమిని కోల్పోయారని, అందులో ఎన్నో లోసుగులు ఉన్నాయని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, తాము అధికారంలోకి వచ్చాక అందులోని సమస్యలను పరిష్కరించామన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి పోర్టల్ తీసుకొచ్చి ల్యాండ్ రికార్డుల్లో పారదర్శకత తెచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిపక్షాల విమర్శలను తాము పట్టించుకోమన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందిస్తూ పెట్టుబడి సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవలే రైతు భరోసా తొలి విడత సాయం విడుదల చేశామని, ఈ నెలాఖరుల్లోగా అన్ని ఎకరాలకు అందిస్తామని పొంగులేటి చెప్పారు.సన్న వడ్లకు రూ.500 బోనస్తమ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్న పొంగులేటి.. ఎవరికి భయపడమని అన్నారు. సన్న వడ్లకు మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. సన్న వడ్లను రేషన్ దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్నామని, ఇతర ప్రాంతాలకు పంపించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్షాల అవాకులు, చెవాకులు తాము పట్టించుకోమని, కొంతమంది ప్రతిపక్ష నాయకులు తమకు అంటిన బురదను తమకు అంటించాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ ముందుకెళ్తుందని పొంగులేటి తెలిపారు.తాము అధికారంలోకి వచ్చాక అందులోని సమస్యలను పరిష్కరించామన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి పోర్టల్ తీసుకొచ్చి ల్యాండ్ రికార్డుల్లో పారదర్శకత తెచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిపక్షాల విమర్శలను తాము పట్టించుకోమన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందిస్తూ పెట్టుబడి సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవలే రైతు భరోసా తొలి విడత సాయం విడుదల చేశామని, ఈ నెలాఖరుల్లోగా అన్ని ఎకరాలకు అందిస్తామని పొంగులేటి చెప్పారు.సన్న వడ్లకు రూ.500 బోనస్తమ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్న పొంగులేటి.. ఎవరికి భయపడమని అన్నారు. సన్న వడ్లకు మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. సన్న వడ్లను రేషన్ దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్నామని, ఇతర ప్రాంతాలకు పంపించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్షాల అవాకులు, చెవాకులు తాము పట్టించుకోమని, కొంతమంది ప్రతిపక్ష నాయకులు తమకు అంటిన బురదను తమకు అంటించాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ ముందుకెళ్తుందని పొంగులేటి తెలిపారు.



# ఓపెన్ ఫ్లై ఓవర్ ని నిర్మించాలి

**సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు**

**బూర్గు కృష్ణారెడ్డి.**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 10చౌటుప్పల్ హైవే విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వేయాలని. చౌటుప్పల్ చెరువు అలుగునీరు సాఫీగా వెళ్లే విధంగా హైవేకి రెండవ వైపు ఉన్న అండర్ డ్రైనేజీ లో కి పైప్ లైన్ ద్వారా కలిపి చెరువు నిండినప్పుడు, చెరువు కట్టకు, కాలనీవాసులకు ,హైవే రోడ్డు పైకి ,షాపుల్లోకి, నీరు రావడం జరుగుతుంది. కావున రెండవ వైపు ఉన్నటువంటి డ్రైనేజీకి పైపులైన్ కలపాల్సిందిగా కోరారు. హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి, రోడ్డుకు ప్రజలు అటువైపుకు వెళ్లే విధంగా తాత్కాలికంగా వెసులుబాటు కలిగించాలని కోరారు. రోడ్డుకు రెండవ వైపు ప్రభుత్వం ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, స్కూల్స్, ఉండడంవల్ల ప్రయాణికులు ,ప్రజలు, అటువైపు వెళ్లాలంటే చాలా దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కావున రోడ్డు త్వరగా పూర్తిచేసి తాత్కాలిక రోడ్డు దాటే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆదిమూలన నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది..

# మైతాపూర్ లో పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

### ప్రధానోపాధ్యాయుని వేధింపులే కారణం అని కుటుంబ సభ్యుల ఆరోపణ

### అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి వేధింపులు భరించలేక పదవతరగతి విద్యార్థి దుగ్గిళ్ల అక్షయ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని హెచ్.ఎం ని వెంటనే అరెస్ట్ చేయాలని రాయికల్ మైతాపూర్ ప్రధాన రహదారి పైన ధర్నా నిర్వహించిన యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ మైతాపూర్ గ్రామ వార్డ్ మెంబర్లు బుస గంగ మల్లయ్య, అనుమాండ్ల రామ సత్యనారాయణ, తోగిటి నవీన్, భూపెల్లి పరమేష్, బత్తిని శ్రీనివాస్, వంగ మల్లయ్య, రెబ్బాస్ మల్లన్న, గ్రామస్తులు, యాదవ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తాం

### రాయికల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

### జగిత్యాల ఎం.ఎల్.ఏ డా. సంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఉప్పుమడుగు లో 10 లక్షలతో మహిళా సంఘం భవనానికి, రామాజీ పెట్,జగన్నాథ్ పూర్ గ్రామాల్లో 20 లక్షల చొప్పున గ్రామపంచాయతీ,10 లక్షల చొప్పున మహిళ సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. రామాజీపేట గ్రామంలో సీసీ కెమరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో విద్య అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. విద్య తోనే సమాజం లో గౌరవం.కస్తూర్బా పాఠశాల కళాశాల పనులు దాదాపు పూర్తి కావచ్చింది. జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనం భవనం తో కళాశాలలో అదనంగా 100 బాలికలకు ఉపయోగం అన్నారు. జగిత్యాల లో మహిళా డిగ్రీ కళాశాల తో విద్యార్థిని లకు చాలా ఉపయోగం. ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తా అన్నారు. రాష్ట్రం లో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లు గా సాగుతున్నాయి. సన్న బియ్యం, 200యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరిగింది. అత్యధిక పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు ..రైతు భరోసా, రుణ మాఫీ తో రైతులకు అండగా ప్రభుత్వం.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పండగల జరుగుతున్నాయి. రాష్ట్రం లో విద్యా వైద్యం వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు గ్రామాల్లో నీటి వృథా లేకుండా చూడాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో మట్టి ఇసుక సరఫరా లో సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు. అన్ని కుల సంఘాల భవనాలకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ప్రజా పాలన అందించడానికి నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం. జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తా...బ్రిడ్జి నిర్మాణానికి డిల్లీ లో కేంద్ర మంత్రిని సైతం కలవడం జరిగింది. ముఖ్యమంత్రి, సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి విషయం చెప్పడం జరిగింది. చెక్ డ్యామ్ నిర్మాణం తో జగన్నాద్ పూర్ లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం సజావుగా సాగింది. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తో కలిసి పనిచేసి మరింత అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, డి.ఈ మిలింద్, సర్పంచ్ లు పరాచ శంకర్, రోజా, బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ మల్లయ్య, సుధీర్ రెడ్డి, గంగాధర్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మండల నాయకులు రవీందర్ రావు, తిరుపతి గౌడ్, ముత్తన్న, ఏ.ఈ ప్రసాద్ వార్డు సభ్యులు, మండల, గ్రామ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో కోట్లు మోసం...

### - ముగ్గురు అరెస్ట్....



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, శిక్షణ, మంచి జీతాలు ఇప్పిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు ఎరుకుల మహేశ్‌తో పాటు షేక్ నజీర్‌బాషా, కురపాటి ఉదయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుంచి రెడ్‌మీ నోట్ 14 ప్రో మొబైల్ ఫోన్, టీఎస్–07ఏఈ–5246 నంబర్ గల యమహా ఫసినో స్కూటీతో పాటు బ్యాంకు పాస్‌బుక్లు, చెక్‌బుక్లు, విజిటింగ్ కార్డులు, ఐడీ కార్డులు, క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సంబంధించిన రబ్బర్ స్టాంపులు, లెటర్‌హెడ్లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జనగామకు చెందిన మహేశ్ 2019 నుంచి 2024 వరకు పలు సంస్థల్లో పనిచేసిన అనుభవంతో ఉద్యోగార్థులను తప్పుడు హామీలతో ఆకర్షించి డబ్బులు వసూలు చేసే అక్రమ విధానాన్ని గమనించి, అదే తరహాలో 2024 ఆగస్టు 30న కూకట్‌పల్లిలోని మంజీరా ట్రినిటీ కార్పొరేట్ భవనంలో క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాధాపూర్‌లో మరో రెండు శాఖలు ప్రారంభించి, ఇతర నిందితుల సహకారంతో అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.80 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు వసూలు చేసి, కొందరి వద్ద రూ.3 లక్షల వరకు కూడా తీసుకున్నట్లు గుర్తించారు. మొత్తంగా సుమారు 452 మంది సంస్థలో చేరగా, వారిలో చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసినట్లు, ఇప్పటివరకు దాదాపు రూ.5 కోట్ల వరకు అక్రమంగా సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. శిక్షణ, ఉద్యోగాలు, జీతాలు ఇస్తామని చెప్పి కొంతకాలం తర్వాత జీతాలు చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వకుండా సంస్థ మూసివేసి పరారైనట్లు ఆరోపణలు ఉన్నాయని



తెలిపారు. ఈ కేసులో ఏ2 రాంబాబు, ఏ3 షరీఫ్, ఏ5 శ్రీకాంత్‌రెడ్డి, ఏ6 మహిత, ఏ7 ఝాన్సీ, ఏ8 ప్రభాకర్, ఏ10 అబ్దుల్ రహీమ్ పరారీలో ఉన్నారని, వీరిపై మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు, ఏ1పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత దర్యాప్తులో ఇంకా బాధితులు బయటపడే అవకాశం ఉందని, మోసం చేసిన మొత్తం కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. ఏసీపీ చి. శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్‌నాయక్, ఎస్ఐ కె. బాలరాం, ఎస్ఐ చ. సంతోష్‌కుమార్ తదితరులు ఈ కేసును ఛేదించినట్లు అధికారులు తెలిపారు.

## మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

### పూటకో పార్టీ మార్చే కొప్పుల నైజాన్ని బిజెపి అధిష్టానం గుర్తించాలి

### అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఓటమి కోసం పని చేసిన కొప్పుల నరసింహారెడ్డి

### మాజీ ప్రధాని వాజ్ పై విగ్రహం ఏర్పాటుకు ఉత్సాహంగా పని చేసినందుకు కుట్రతో అకారణంగా నరసింహారెడ్డి తనపై దాడి

### విలేకరుల సమావేశంలో కంటతడి పెట్టిన బిజెపి సీనియర్ నేత గుమ్మికొండ ముత్యంరెడ్డి



ఎల్బీనగర్ 10 ఏప్రిల్ : మన్సురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బిజెపి సీనియర్ నేత గుమ్మికొండ ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ ఎస్. రవిబాబు వెల్లడించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరానగర్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సమయంలో తన వద్దకు వచ్చిన మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అకారణంగా దాడి చేసి తీవ్ర దుర్భాషలాడుతూ తనను గాయపరచాడని ముత్యంరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నాడు. శుక్రవారం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నేత, క్రియాశీల కార్యకర్త కుమ్మికొండ ముత్యం రెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, బీజేవైఎం, బిజెపి పార్టీ లో తాను విద్యార్థి దశ నుండి పని చేస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ధైర్యంగా పోరాటం చేస్తూ బిజెపి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని గుర్తు చేశారు. గత ఎన్నికలలో మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేశానని చెప్పారు. కార్పొరేటర్ గా గెలు పొందిన కొప్పుల నరసింహారెడ్డి బిజెపి పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని పలుమార్లు ప్రశ్నించినందుకు నరసింహారెడ్డి తనపై కక్ష పెంచుకున్నాడని ముత్యంరెడ్డి వివరించారు. ఎల్బీనగర్ లో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహం ఏర్పాటులో తాను ఉత్సాహంగా పని చేసి నందుకు తనపై కుట్ర పన్నిన కొప్పుల నరసింహారెడ్డి తనను వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అనిత నగర్ చౌరస్తాలో బిజెపి దిమ్మె ఏర్పాటు చేసినందుకు కుట్ర పన్ని కాలనీ వాసులను తనపై ఉసిగొల్పాడానికి గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన సామ రంగారెడ్డి ఓటమి కోసం శక్తి వంచన లేకుండా పని చేసిన కొప్పుల నరసింహారెడ్డి ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంతన లేకుండా పని చేశాడని ముత్యం రెడ్డి వెల్లడించాడు. పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాకుండా కాంగ్రెస్ నాయకులతో సన్నిహితంగా ఉంటూ పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చాడని ఆయన అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి తనపై దాడి చేసిన సమయంలో బిజెపి నాయకులు సామా రంగారెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డిలు అక్కడే ఉన్నారని కానీ ఆ సమయంలో నరసింహారెడ్డిని ఎవరు అడ్డుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మార్చుతూ కాంగ్రెస్ నాయకులతో అంటగాగుతూ బిజెపి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న కొప్పుల నరసింహారెడ్డి పై బిజెపి అధిష్టానానికి ఫిర్యాదు చేశానని ముత్యంరెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు అమంచ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడు గా అంగరేకుల రంజిత్ యాదవ్, ఉపాధ్యక్షుడు గా భూషణ వేణి శశిధర్ యాదవ్, కోశాధికారీ గా నల్ల గంగారెడ్డి యాదవ్, కార్యదర్శులుగా అల్లిక మల్లయ్య, గర్రెపల్లి మల్లేష్, సలహాదారులుగా భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్, నేతుల రాజేందర్ యాదవ్, కొక్కెర రాజేందర్ యాదవ్, మామిడి తిరుపతి, మామిడి గంగాధర్, భూషణ వేణి గంగరాజశీ, పంచతీ రంజిత్ ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 10 చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి, మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనుహ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల గ్రామంలో గల మూడవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పెరుగుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.....0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల పెరుగుదల వివరాలు తీసుకొని సమతుల్య ఆహారం, ఆహార లోపం దాని ప్రభావాల గురించి వివరించారు. కాగా చిన్నారులకు సమతుల ఆహారం ఇవ్వడం వల్ల మానసిక శారీరక ఎదుగుదలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని, చిన్నతనంలోనే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, వార్డు సభ్యురాలు మలానీ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి విద్యానగర్‌లో ద్విచక్ర వాహనం చోరీ

కల్వకుర్తి ఏప్రిల్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి :–కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌లో ద్విచక్ర వాహనం చోరీకి గురైన ఘటన కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే, విద్యానగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి. శ్రీనివాస్ తన TS 31 A 9129 నంబర్ గల స్ప్లెండర్ (గ్రే–బ్లాక్ రంగు) ద్విచక్ర వాహనాన్ని గురువారం సాయంత్రం సుమారు 3 గంటల సమయంలో ఇంటి ముందు పార్క్ చేశారు.అర్ధగంట తర్వాత చూసేసరికి వాహనం కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటన పై బాధితుడు కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా, గత వారం కూడా పోస్ట్ ఆఫీస్ సమీపంలో పార్క్ చేసిన మరో ద్విచక్ర వాహనం చోరీకి గురైన విషయం తెలిసిందే.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవకమిటీ కన్వినర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



ప్రత్యేక ప్రతినిధి (వార్త మిర్రర్) ఏప్రిల్ 10:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు, వైస్ చైర్మన్ లను, కన్వినర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం జీవోను 174 జారీ చేయడం జరిగింది ప్రభుత్వం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నాను 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి కన్వినర్ గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్య సభ్యుడు ఎంపీ ఆర్ కృష్ణన్నకు ప్రత్యేక ధన్యవాదాలు పాదాభివందనాలు తెలియజేశారు , బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, పూలే కమిటీ చైర్మన్ వి.హెచ్ హనుమంతరావు అన్నకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు 11వ తేదీన రవీంద్రభారతిలో మరియు జిల్లా కేంద్రాలతో పాటు మండల మరియు గ్రామ గ్రామ పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీలో వ్యాసరచన పోటీలు నిర్వహణ



సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 10 ...మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల రూమ్ నెంబర్ 57లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బోనాల నాగేష్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీతో పాటు దాని అనుబంధ కళాశాలలో చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు. "ప్రస్తుత కాలంలో భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత -- సవాళ్లు" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించబడనుంది.పోటీలలో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.14,000, ద్వితీయ బహుమతి రూ.12,000, తృతీయ బహుమతులు రూ.10,000 మరియు రూ.8,000గా నిర్ణయించారు.ఆసక్తి గల విద్యార్థులు 8885397049 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

